తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
1 ఫిబ్రవరి 2026
పేజీలు : 08

# సల్లంగా చూడమ్మా.. మళ్లా రెండేండ్లకొస్తాం

- జనం నుంచి వనంలోకి తల్లులు.....
- మేడారం నుంచి తిరుగు ప్రయాణమైన భక్తులు....
- వన ప్రవేశం చేసిన వన దేవతలు

**ములుగు బ్యూరో, జనవరి31 (జనంసాక్షి):** బుధవారం రోజున తల్లి సారలమ్మ రాక తర్వాత మహాజాతర లాంఛనంగా ప్రారంభమై ఆ మరుసటి రోజు సమ్మక్కను గద్దెపైకి తీసుకురాగా శుక్రవారం, శనివారం అశేష భక్త జనం వన దేవతలకు మొక్కులు సమర్పించారు. భక్తులు పోటెత్తడంతో మేడారం జనజాతరను తలపించింది.భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి బంగారం తులా భారం మొక్కులు సమర్పించారు. జాతర నేపథ్యంలో భక్తిశ్రద్ధలతో వనదేవతలకు దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించారు.

వార్త మెయిన్ 12లో








# మేడారం మహా జాతర విజయవంతం

- భక్తుల సహకారంతో ఘనంగా జాతర మంత్రి సీతక్క...
- ఫలించిన ముందస్తు ప్రణాళికలు, నూతన అభివృద్ధి పనులు
- మంత్రి సీతక్క

**ములుగు బ్యూరో,జనవరి31(జనం సాక్షి):** మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా,చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు.కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన ముఖ్యమైన విజయంగా మంత్రి పేర్కొన్నారు. తల్లుల వన ప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

వార్త మెయిన్ 3లో

# పీహెచ్‌సీలో వస్తు సామాగ్రి మాయం!

- అమ్మకానికి తరలించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని
- బహిరంగ వేలం వేయకుండా తరలించడం పట్ల పలు అనుమానాలు



**చెన్నారావుపేట, జనవరి 31 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఇనుప, ప్లాస్టిక్ వస్తు సామాగ్రి మాయమైన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వార్త మెయిన్ 7లో

# ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్..

**వరంగల్ ప్రతినిధి, జనవరి 31 (జనం సాక్షి):** జిల్లాలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో, అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు వీరారెడ్డిలతో కలిసి జిల్లా నోడల్ అధికారులతో కిల్లు శివకుమార్ నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం నిర్దేశించిన మిగతా 6లో..



## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన 'తొగరు'



**చెన్నారావుపేట, జనవరి 31 ( జనం సాక్షి):** మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి ఆర్థిక సహాయంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కాసాని రాజు ఇటీవల కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నూనె స్వామి, మంద శంకర్, ఆకుల మహేష్, వల్లాజి మహేందర్, పిల్లల వీరన్న, పులిశేరు నరేష్, నల్లగుంట్ల శ్రీను, కాసాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన 'కంది'



**చెన్నారావుపేట, జనవరి 31( జనం సాక్షి):** మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయంగా బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి శ్రీ బియ్యాన్ని పంపిణీ చేశారు. చెన్నారావుపేటకు చెందిన శ్రీ రామోజీ లక్ష్మి, మజ్జిగ ఉప్పలమ్మలు అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయంగా క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, జున్ను తుల శ్రీధర్ రెడ్డి, వరంగంటి సంతోష్, కుసుమ నరేందర్, హంస సాంబయ్య, మదాసి కుమారస్వామి, లక్క కుమారస్వామి, కేతిడి జైపాల్ రెడ్డి, మహమ్మద్ భాష, మారెల్లి కుమారస్వామి, పింగిలి సుదర్శన్ రెడ్డి, కోరె రమ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో సివిల్ రైట్స్‌పై అవగాహన కల్పించిన రెవెన్యూ అధికారులు



**నెరడిగొండ జనవరి31(జనంసాక్షి):**మండలంలోని బోరిగాం గ్రామంలో మండల రెవెన్యూ శాఖ అధికారులు తహశీల్దార్ కలీమ్ సివిల్ రైట్స్ (పౌరహక్కులు)పై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన మౌలిక హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సమాన హక్కులు,వివక్ష లేకుండా సేవలు పొందే హక్కు వంటి అంశాలను వివరించారు.అలాగే భూమి హక్కులు రేషన్ పెన్షన్ ఉపాధి హామీ గృహ పథకాలు తదితర ప్రభుత్వ పథకాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.సివిల్ రైట్స్ ఉల్లంఘన జరిగినప్పుడు ఫిర్యాదు చేసే విధానం, చట్టపరమైన పరిహార మార్గాలను కూడా ప్రజలకు తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేశ్ అధికారులు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగోరావు పాల్గొని ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంచి హక్కుల పరిరక్షణకు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

## మేడారం జాతరలో మర్సకట్ల అనిల్ కుమార్ సేవలు ప్రశంసనీయం

### కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ



**తొర్రూరు/ నెలికుదురు, జనవరి 31 ( జనం సాక్షి):** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో మహబూబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ సేవలు ప్రశంసనీయమని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. మేడారం జాతర సందర్భంగా ఈనెల 26వ తేదీ నుండి 31 వరకు జాతీయ సేవా పథకం కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు 400 మంది వాలంటీర్లతో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ,వాలంటీర్లు భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సేవాస్ఫూర్తిని చాటుతున్నారు. దర్శనానికి వచ్చే భక్తులను వరస క్రమంలో పంపించడంలో, జంపన్న వాగు మరియు ఆర్టీసీ క్యూలైన్లలో వచ్చే భక్తులకు త్రాగునీరు అందించడం, తప్పిపోయిన భక్తులను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం, స్పృహ తప్పిన భక్తులకు ప్రథమ చికిత్స అందించడం, మాస్కుల పంపిణీ, పరిశుభ్రత పరిరక్షణ వంటి సేవలను అనిల్ కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా, వాలంటీర్లను సమన్వయపరుస్తూ, పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా అనిల్ కుమార్ పాల్గొనడం అభినందనీయ మనిఅన్నారు .అనంతరం ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, సమాజ సేవలో యువత ముందుండడం అభినందనీయమని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతరలో భక్తులకు సేవ చేయడం గొప్ప అవకాశమని ఈ అవకాశం కల్పించిన కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్రంపేట జాతర ఫుల్ సక్సెస్..ఎస్సై చల్ల రాజు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**గుర్రంపేట సమ్మక్క సారలమ్మ జాతర ఫుల్ సక్సెస్ అయిందని, జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు అని ఎస్సై చల్ల రాజు అన్నారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బందోబస్తు బాధ్యతలు చేపట్టిన అనంతరం చివరి రోజు అయినా శనివారం ఎస్సై చల్ల రాజు, స్థానిక సర్పంచ్ కోడూరి రమేష్, జాతర కమిటీ చైర్మన్ కొండపర్తి సారంగపాణి లతో కలిసి సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రంపేట సమ్మక్క సారలమ్మ జాతరకు సుమారు లక్ష మంది భక్తులు తరలి రావడం అభినందనీయమన్నారు. స్థానికంగా అన్ని సకల సౌకర్యాలతో జాతర ఏర్పాట్లను నిర్వహించడం జరిగిందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జాతర ఫుల్ సక్సెస్ అయిందని ఈ సందర్భంగా ఎస్సై చల్ల రాజు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ కోడూరి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గుర్రంపేటలో గత దశాబ్దాల కాలంగా సమ్మక్క సారలమ్మ జాతర కొనసాగుతుందని, ఇక్కడ జరిగే జాతరకు ప్రాముఖ్యత ఉందన్నారు. భక్తులు అనేకమంది భక్తిశ్రద్ధలతో ఇక్కడికి వచ్చి దర్శించుకోవడం అభినందనీయమన్నారు. ఇప్పటికే జాతరలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి జాతరను అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపేట సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ కొండపర్తి సారంగపాణి, పంచాయతీ కార్యదర్శి సదానందం, పూజారులు శ్రీనివాస్, గాజె సమ్మయ్య, పెరుమాండ్ల కిష్టయ్య, సమ్మయ్య, రవి, సురేష్, మొగిలి, నర్సయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడపోటీలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ జనవరి31 (జనంసాక్షి):**క్రీడల్లో రాణిస్తూ నేను పిఈటీ టీచర్ అయ్యాను,శారీరకంగా ఫిట్ ఉండాలంటే క్రీడల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం రోజున సీఎం కప్ పోటీల్లో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిపి,మండల స్థాయి టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. విద్యార్థులు ఘన స్వాగతం స్వీకరించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో ఎంత ఉత్సాహంతో పాల్గొనితే అంతా ఎత్తుకు ఏదుగుతారని,తాను సైతం క్రీడల్లో రాణించి పిఈటీ టీచర్ గా అయ్యాయని అన్నారు.గిరిజన విద్యార్థులు ఎక్కువగా క్రీడల్లో రాణించాలని అన్నారు.గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ గులాబ్ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ వివిధ గ్రామ సర్పంచులు అడెపు శ్రీకాంత్ జ్యోతి,జాదవ్ విజయ్ కుమార్ నాయకులు అధికారులు ఎంపీడీఓ శేఖర్ ఎంఇఓ భూమారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజం కోసం త్యాగం చేసిన ధన్యజీవి గద్దర్ :కొలుగూరి రాజు



**భీమదేవరపల్లి:జనవరి 31 (జనం సాక్షి)**నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని,పోలీసు కాల్పులను సైతం ఎదురించి సమాజంలో నెలకొన్న అసమానతలు, అణచివేతలపై నిరంతరం పోరాడిన మహనీయుడు గద్దర్ అని మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు పేర్కొన్నారు.భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద శనివారం సమాజం కోసం త్యాగం చేసిన విప్లవ కవి గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కొలుగూరి రాజు మాట్లాడుతూపీడిత,తాడిత వర్గాల ప్రజలందరినీ ఏకం చేసి నియంత పాలకులకు సింహస్వప్నంగా మారిన వీరయోధుడు గద్దర్ అని అన్నారు. మహిళలు,కార్మికులు, కర్షకు లు,ఉద్యోగులు మాత్రమే కాకుండా పోలీసులకు ఎదురయ్యే సమస్యలను కూడా ప్రశ్నించిన దిక్కార స్వరం గద్దర్ అని కొనియాడారు.తన కవితలు పాటల ద్వారా ప్రజల బాణీల్లో జీవిస్తూ పల్లె నుంచి అడవి వరకు అలుపెరుగని పోరాటం చేసిన సమసమాజ నిర్మాణ కర్తగా గద్దర్ నిలిచారని తెలిపారు.తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని గ్రహించి, ప్రజాస్వామ్య మార్గంలో ప్రజల్లోకి వచ్చి రాజ్యాంగాన్నే శిరోధార్యంగా భావిస్తూ బుల్లెట్‌కు బదులు బ్యాలెట్ మార్గమే సరైందని తన చివరి దశలో ప్రజలను అప్రమత్తం చేసిన వీరయోధుడు గద్దర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య,హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి,మాడుగుల అశోక్,రేణికుంట్ల బిక్షపతి,వేముల జగదీష్,మాడుగుల నరేందర్, అంబాల బక్కరాజు,గొర్రె సదానందం,మాడుగుల రాజమౌళి, చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు

# గొల్ల కుంట చెరువులో చెత్తాచెదారం డంపింగ్

- ◆కలుషితమవుతున్న చెరువులోని నీరు
- ◆పట్టించుకోని పంచాయతీ అధికారులు
- ◆ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గొల్లభామ తండా గ్రామస్తులు



**చెన్నారావుపేట, జనవరి 31 (జనం సాక్షి):** గ్రామంలో ఇంటింటికి రోడ్లకు ఇరువైపుల సేకరించిన చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది గొల్ల కుంట చెరువులో వదులుతున్న (డంపింగ్ చేస్తున్న) సంఘటన మండలంలోని గొల్లభామ తండా గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం... గొల్లభామ తండా గ్రామంలో ఇంటింటికి సేకరించిన, రోడ్లకు ఇరువైపుల వేసిన చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాలీ ఆటోలో గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ కు తరలించాల్సి ఉంది. కాని గ్రామపంచాయతీ సిబ్బంది డంపింగ్ యార్డ్ కు తరలించకుండా ట్రాలీ ఆటోలో చెత్తాచెదారాన్ని తీసుకువచ్చి గ్రామ శివారులో ఉన్న గొల్లకుంట చెరువులో వదులుతున్నారు. దీంతో చెరువులోని నీరు మొత్తం కలుషితమవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక పశుపక్షాదులకు, గ్రామస్తుల అవసరాలకు నిత్యం ఉపయోగించుకునే చెరువు నీరు కలుషితమవడం మూలంగా రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగం గత కొద్ది రోజులుగా జరుగుతున్న సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఎన్ని మార్లు చెప్పినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి గొల్ల కుంట చెరువులో చెత్తాచెదారాన్ని వేయకుండా చూసి చెరువులోని నీరు కలుషితం కాకుండా చూడాలని అలాగే గ్రామపంచాయతీ సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పరిసరాల పరిశుభ్రత పై అవగాహన - సహగల్ ఫౌండేషన్




**గంగారం జనవరి 31 (జనం సాక్షి)**గంగారం మండలం కాటినగరం గ్రామంలో ప్రజలకు పరిశుభ్రత,శానిటేషన్, తాగునీరు వాటిపై ప్రజలకు అవగాహనను కల్పించిన ఎన్జీవో సిబ్బంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆయన మాట్లాడుతూ ఇంటి పరిశుభ్రత మరియు గ్రామ పరిశుభ్రత గ్రామంలోని ప్రజలందరి బాధ్యతని తెలియజేశారు.అదేవిధంగా ఎస్ఎం సహగల్ ఫౌండేషన్ వారు గ్రామంలో నిర్వహించబోయే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలందరికీ తెలియపరచడం జరిగింది. మరియు ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ లీడర్స్ గ్రూప్ సభ్యులతోగ్రామంలో అవసరమయ్యే అవసరాల గురించి తెలుసుకోవడం జరిగింది.గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ వారికి మరియు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న హెచ్డిఎఫ్సి బ్యాంక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ నుండి ప్రతినిధి బి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టబోయే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామ సభ్యులకు మరియు కమ్యూనిటీ లీడర్ గ్రూప్ కి వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పటేల్ ఉప సర్పంచ్ మరియు మహిళలు,వార్డు సభ్యులు కృష్ణమాచారి గారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి జనంసాక్షి పత్రిక

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్ విజయలక్ష్మి



**టేకుమట్ల జనవరి 31 జనంసాక్షి**టేకుమట్ల మండలం లోని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జనం సాక్షి దినపత్రిక పనిచేస్తుందని టేకుమట్ల తహసీల్దార్ విజయలక్ష్మి అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో జనంసాక్షి దినపత్రిక సంబంధించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం తహసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా జనం సాక్షి దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తుందని గుర్తు చేశారు. జనంసాక్షి దినపత్రిక ప్రజా ఆధారణ పొందిన పత్రిక అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, టేకుమట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రజాపక్షం రిపోర్టర్ బొంగోని నరేష్, జనంసాక్షి రిపోర్టర్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు అంబుల కుమారస్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మేడారంలో ఆర్టీసీ విఫలం

## మేడారంలో ఆర్టీసీ విఫలం.....అంటూ భక్తులు ఆగ్రహం

## మరుగుదొడ్లు సరిపడ లేక భక్తులకు తప్పని తిప్పలు



**మంగపేట, మేడారం జనవరి 31(జనంసాక్షి)**మేడారం జాతర కు ఆర్టీసీ సంస్థ తరుపున సుమారు 4వేల బస్సులను నడుపుతున్నట్లు ప్రకటించిన ఆర్టీసీ తీరా అమ్మవార్ల దర్శనం అంతరం శుక్రవారం మధ్యాహ్నం సమయం తిరుగు ప్రయాణంలో బస్ స్టాండు లో బస్సులు లేకపోవడం గంటల కొద్ది బస్ ల కోసం వేచిచూడడంతో భక్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారంలో 4 వేల బస్ లను నడుపుతున్నామని గొప్పలు చెప్పిన ఆర్.టీ.సి మేడారం కు సేవలు అందించడంలో పూర్తిగా విఫలం ఐంది అని అంటూ భక్తులు తీవ్రంగా అగ్రహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ఆర్టీసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు సరిపడ లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కనీసం ఒక్కరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రధాన రూట్ అయిన సుదూర ప్రాంతాల వైపు వెళ్ళే కౌంటర్ల వద్ద గంట సేపటి నుంచి ఒక్క బస్సు కూడా లేకపోవడంతో వేలాది సంఖ్యలో ప్రయాణికులు గుమిగూడారు. ఆగ్రహంతో ఊగిపోయిన భక్తులు అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కౌంటర్ కోసం వేసిన తడకలను పీకేసి నిరసన తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరమార్శ

## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, జనవరి 31 ( జనం సాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరె ప్రభాకర్ అనారోగ్యంతో మరణించాడు. శనివారం చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అతని మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పోతరాజు రాజు, అన్నెబోయిన రమేష్, పురం మల్లయ్య, నందికొండ దేవేందర్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు కర్రె రమేష్, కీసరి రమేష్, కోరె అశోక్, కోరె రవి, కోరె బక్కులు, తదితరులు పాల్గొన్నారు.

# పీడిత శ్రామిక వర్గాల ఉద్యమ శిఖరం గద్దర్ అన్న

## గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు

## గుగులోత్ కిషన్ నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 31(జనం సాక్షి):** గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక పీడిత శ్రామిక ఉద్యమ శిఖరం గద్దర్ 78వ జయంతి స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో దోపిడీకి గురి అవుతున్న పీడిత శ్రామిక వర్గాల కోసం తన ఆట పాట గజ్జ గొంగళితో అనేక రాష్ట్రాలు తిరిగి రాజ్యాంగ లోని హక్కుల కోసం చట్టాల అమలు కోసం దోపిడీ లేని సమాజం కోసం వివక్షత లేని సమాజం కోసం అణగారిన వర్గాల పక్షాన వేలాదిమంది యువతను చైతన్య పరిచిన తన ప్రజా పోరాటాన్ని తుది శ్వాస వరకు ప్రజలలో తీసుకువెళ్లిన గొప్ప శ్రామిక విప్లవ స్ఫూర్తి దాత తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వదిలేసి సమ సమాజ స్థాపన కోసం నవ సమాజ నిర్మాణం కోసం తన జీవితం త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భూధ్య నాయక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సామా పాపయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, చేపూరి గణేష్, ఇస్లాపురం ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్, లింగంపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోని మానసిక ఉల్లాసం కలుగుతుంది

## ఎంపీడీఓ వేణుమాధవ్



**పెద్దవంగర జనవరి 31(జనం సాక్షి )** క్రీడలతోని మానసిక ఉల్లాసం కలుగుతుంది ఎంపీడీఓ వేణుమా ధవ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం కోసం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాంగణం ఎన్నుకోవడం జరిగింది ఇందులో అవతాపురం వడ్డే కొత్తపల్లి చిట్యాల బొమ్మకల్ పెద్ద వంగర పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సుమారు 15 0 మంది వరకు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ వేణుమాధవ్, ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంఈఓ శ్రీ బుధారపుశ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు, పోలీస్ స్టేషన్ తరుపున కానిస్టేబుల్ సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

# అధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



**నెరడిగొండ జనవరి31(జనంసాక్షి):**హైందవ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాధవ్ అన్నారు.శనివారం రోజున శబరి మాతాజీ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా బోథ్ మండలం కుచులపూర్ గ్రామంలో శ్రీ సద్గురు శబరి మాతాజీ ఆలయ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి బలరాం జాధవ్ హాజరై పల్లకి సేవ ఊరేగింపులో పాల్గొన్నారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం వల్ల అమ్మ ఆశీర్వాద మన ఉరిపై నిండుగా ఉన్నాయని ఆధ్యాత్మికత తో మానసిక ప్రశాంతత ఉంటుందని, హైందవ ధర్మాన్ని కాపాడటం మనంధరి భాధ్యత అని అన్నారు.బలరాం తోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె ప్రాంతాల్లో విస్తరిస్తున్న తపాల శాఖను సద్వినియోగం చేసుకోండి

## ఫిబ్రవరి 1 పోస్టల్ ఇన్సూరెన్స్ డే ను విజయవంతం చేయండి

## పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ అజారుద్దీన్

## తగు సూచనలు చేస్తున్న ఎల్ ఎస్ జి పోస్ట్ మాస్టర్ బాలి ప్రభాకర్

**కాటారం జనవరి 31( జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మలహర్ , కాటారం , మహాముత్తారం మహదేవపూర్ , పలిమెల మండలంలో తపాలా శాఖ విస్తృతంగా గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తుంది గతంలో కొన్ని గ్రామాల్లోని పోస్ట్ ఆఫీస్ ఉండేవి ప్రస్తుతం ప్రతి గ్రామంలో పోస్ట్ ఆఫీసులు ఏర్పడ్డాయి దీనివలన సేవలు ప్రజలకు అందుబాటులో వచ్చాయి గడపగడపకు తపాలా శాఖ ఉద్యోగులు ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు కింది స్థాయి ఉద్యోగులు నిత్యం గ్రామాల్లో ఉండి తపాలా శాఖ అధికారుల పర్యవేక్షణలో ప్రజలకు చేరువైనారు బ్యాంకింగ్ రంగానికి దీటుగా పల్లె గ్రామాల్లో తపాల శాఖ పోటీ పడుతుందితపాలా శాఖ గౌరవం ? ప్రజల నమ్మకం ? తపాల జీవిత బీమా ఆర్థిక భరోసాభారతదేశ చరిత్రలో ప్రజల జీవితాలతో అత్యంత లోతుగా ముడిపడి, తరతరాలుగా నమ్మకానికి ప్రతీకగా నిలిచిన వ్యవస్థ భారత తపాలా శాఖ.స్వాతంత్ర్యానికి ముందునుంచి నేటి ఆధునిక డిజిటల్ యుగం వరకు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ, దేశ నిర్మాణంలో తనదైన ముద్ర వేసింది తపాలా శాఖ.గ్రామీణ ప్రాంతాల నుండి మహానగరాల వరకు, ధనవంతుడైనా పేదవాడైనా తేడా లేకుండా అందరికీ చేరువైన సంస్థ తపాలా శాఖ మాత్రమే. లేఖల పంపిణీతో ప్రారంభమైన ఈ మహా వ్యవస్థ నేడు సేవింగ్స్, ఇన్సూరెన్స్, పెన్షన్, పెట్టుబడులు, సామాజిక భద్రత వంటి అనేక రంగాల్లో ప్రజల జీవితాలకు భరోసాగా నిలుస్తోంది.142 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ప్రజల భవిష్యత్తు భద్రతను దృష్టిలో ఉంచుకొని, భారత ప్రభుత్వం 1884 సంవత్సరంలో ప్రారంభించిన అత్యంత విశ్వసనీయమైన బీమా పథకం పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్. ఈ విధంగా 142 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రను గర్వంగా పూర్తి చేసుకున్న పీఎల్ఐ, కాలానుగుణంగా మార్పులు చేసుకుంటూ ప్రజలకు ఉత్తమ రక్షణను అందిస్తోంది.గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి, 1995లో ప్రారంభించిన రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్పీఎల్ఐ ద్వారా రైతులు, కూలీలు, స్వయం ఉపాధి వృత్తిదారులు కూడా బీమా రక్షణ పొందగలుగుతున్నారు.ఫిబ్రవరి 01పీఎల్ఐ ఆర్పీఎల్ఐ దినోత్సవంప్రతి సంవత్సరం ఫిబ్రవరి 01న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ దినోత్సవంగా నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా ప్రజలందరికీ పీఎల్ఐ, ఆర్పీఎల్ఐ పథకాల విశిష్టత, లాభాలు, భవిష్యత్ భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుంది.కావలసిన అర్హతలుపోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పి ఎల్ ఐ:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు. రక్షణ శాఖ సిబ్బంది. ఉపాధ్యాయులుగుర్తింపు పొందిన విద్యాసంస్థల ఉద్యోగులురూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్ పి ఎల్ ఐరైతులు వ్యవసాయ కూలీలుస్వయం ఉపాధి వృత్తిదారులు–గ్రామీణ ప్రాంతాలలో నివసించే –సాధారణ ప్రజలకు అనుకూలంగా ఉంటుంది పీఎల్ఐ ఆర్పీఎల్ఐ ప్రధాన లాభాలుతక్కువ ప్రీమియంతో అధిక బీమా రక్షణప్రభుత్వ హామీ కలిగిన భద్రతదీర్ఘకాలిక



పెట్టుబడిగాఉపయోగపడే అవకాశంపాలసీపై రుణ సదుపాయంమెచ్యూరిటీ సమయంలో భారీ మొత్తంలో చెల్లింపుకు టుంబానికి సంపూర్ణ ఆర్థిక భరోసా కల్పిస్తుందిఈ బీమా పథకాలు కేవలం రక్షణకే కాకుండా, భవిష్యత్తుకు బలమైన ఆర్థిక పునాదిగా నిలుస్తాయి.పీఎల్ఐ భవిష్యత్తుకు నమ్మకమైన మార్గంనేటి ప్రైవేట్ బీమా వ్యవస్థల మధ్యలో కూడా, ప్రభుత్వ హామీతో, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న పథకం పీఎల్ఐ మాత్రమే.ఈ పథకం ద్వారా భవిష్యత్తులో లక్షల రూపాయల వరకు లాభం పొందే అవకాశం ఉందని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోస్ట్ మంథని బాలే ప్రభాకర్ గారు మాట్లాడుతూ,తపాలా శాఖ అనేది కేవలం ఒక కార్యాలయం కాదు? ఇది ప్రజల జీవితాలకు భరోసా ఇచ్చే మహా సంస్థ.ఫిబ్రవరి 02, 2026 తేదీన నూతన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మహా నమోదు దినంగా నిర్వహించబడుతున్నందున,పీఎల్ఐ ఆర్పీఎల్ఐ పాలసీలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని తెలిపారు.జీవిత బీమా ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలలో చేరదలచిన అర్హులైన ప్రజలు,తమ సమీపంలోని ప్రధాన తపాలా కార్యాలయం గానీ,లేదా ఆ ప్రధాన తపాలా కార్యాలయ పరిధిలో ఉన్న ఉప తపాలా కార్యాలయానికి అనుబంధమైన ఏ శాఖా తపాలా కార్యాలయాన్ని అయినా సంప్రదించి,పీఎల్ఐ ఆర్పీఎల్ఐ పాలసీలకు తమ పేరును నమోదు చేసుకోవచ్చని వారు తెలియజేశారు.ప్రజలందరూ ఈ ప్రత్యేక దినాన్ని గుర్తించి,తపాలా శాఖ అందిస్తున్న నమ్మకమైన జీవిత బీమా పథకాలలోచేరి,తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరుచుకోవాలని. కుటుంబ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలి అని తెలిపారు.తపాల శాఖ ప్రజల విశ్వాసంతో పల్లెటూరు గ్రామాల్లో గ్రామీణ ప్రజలు ముందుకు వస్తున్నారు దీనివలన ప్రజలకు కూడా బీమా సౌకర్యం చేసుకోవడం వల్ల ధీమాగా ఉండి కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. ఫిబ్రవరి 1 పోస్టల్ వారోత్సవాలను సద్విని చేసుకోవాలని గ్రామ ప్రజలకు అధికారులు సూచనలు చేస్తున్నారు

# సకాలంలో వరినాట్లు పూర్తి చేయాలి

**బెల్లంపల్లి, జనవరి 31, (జనంసాక్షి)** సకాలంలో వరినాట్లు పూర్తి చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల ఏఈఓ రాంచందర్ అన్నారు. శనివారం ఆయన నెన్నెల మండలం ఖర్జీ, జంగాల్ పేట గ్రామాల్లోని వరి పొలాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యంగా వరి నారు వేయడం వల్ల వేసవిలో వచ్చే అకాల వర్షాలకు పంట నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆన్నారు. వరి నారు వేసే ముందు నారు మడి కొసలను తుంచి వేయడం వలన కాండంతో వచ్చే పురుగు నివారించ వచ్చని అన్నారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ కలిగి ఉండాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ కలిగిన రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు అందుతాయని అన్నారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.



# బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా అనిల్ రావు

**ఖానాపూర్ జనవరి 31 (జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పొల్సాని అనిల్ రావును నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ తెలిపారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అనిల్ రావును



శాలువాతో సత్కరించి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ రావు మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అడెల్లి ఆలయానికి స్టీల్ హుండీలు బహుకరణ



**సారంగాపూర్, జనవరి 31(జనం సాక్షి)**సారంగాపూర్ మండలంలోని అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి నిర్మల్ పట్టణానికి చెందిన చిటికేషి రంజిత, సంతోశ్ రాజ్ దంపతులు రెండు స్టీల్ హుండీలను సుమారు రూ.3,75,000 విలువ చేసే రెండు స్టీల్ హుండీలను శనివారం ఆలయానికి బహూకరించారు. ఈ సందర్భంగా దాతల పేరిట అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ భూమయ్య, ఛైర్మన్ భోజగౌడ్, రాజేశ్, జగన్మోహన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి



## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్

**మంచిర్యాల , జనవరి 31, జనంసాక్షి** ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జె డి ఎం రామచందర్, ఎ పి ఎం వెంకటేష్, సి సి లు మోహన్, కృపవర్ధ, రాజమణి, వి ఓ ఎ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జనం నుండి వనంలోకి వెళ్లిన తల్లులు



## ముగిసిన చింతలగట్టు మినీ మేడారం జాతర

**గూడూరు,జనవరి31 (జనంసాక్షి ):**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల శివారు చింతలగట్టు సమ్మక్క-సారాలమ్మ మహా జాతర నాలుగు రోజుల నుండి అత్యంత వైభవంగా జరిగింది. నాలుగు రోజులలో 20 లక్షల మంది మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు కూడా వేలాది మంది భక్తులు వచ్చి వనదేవతలను డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ శివసత్తులు పూనకాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. చింతల గట్టు వట్టి వాగు జాతర చివరి రోజైన శనివారం వనదేవతలను వన ప్రవేశం చేస్తారు. మచ్చర్ల శివారు కొమురం భీం నగర్ కు గోవిందరాజును, జగన్నాయకులగూడెం కు పగిడిద్ద రాజును, కొత్తగూడెం మండలం గోపాలపురం కు నాగులమ్మను, బయ్యారం మండలం గురిమిళ్ళకు జంపన్న ను,మట్టెవాడకు సారాలమ్మను,సూర్యుని గుట్టకు సమ్మక్కను, తల్లులు(వనం)లోకి ప్రవేశిస్తారు. ఈ సమయంలో ఆదివాసులు దారం సిద్దుతో పూజారుల కమిటీ ఆధ్వర్యంలోబరిణేలను వస్తువులను భక్తిశ్రద్ధలతో తిరిగి అడవికి తరలిస్తారు. వన ప్రవేశం చివరి ఘట్టం నాలుగు రోజుల జాతర ముగిసిన తరువాత( సాధారణంగా శనివారం) సమ్మక్క సారాలమ్మలో వనంలోకి వెళ్తారు. ఆదివాసులు పూజారులు పూజా కార్యక్రమాలు సూరిని ఉట్లపై రహస్య పూజలు నిర్వహించి, కుంకుమ భరిణిలు మరియు వస్తువులు తీసుకువస్తారు. తిరుగు ప్రయాణం చింతల గట్టు గద్దె నుంచి తల్లులు వనంలోకి తిరిగి వెళ్లే ప్రక్రియ అత్యంత వేడుకగా భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. ఆదివాసులు సంప్రదాయ రీతిలో ఈ ప్రయాణాన్ని జరుపుతారు. ఈ వన ప్రవేశంతో చింతలగట్టు వట్టి వాగు జాతర ముగియనుంది. ఒక్క సారక్క వారి అడవిలోకి వెళ్లడం అంటే వారు నిత్యం ప్రజలను అడవిని కాపాడే దేవతలుగా నిలిచిపోవడమని గిరిజన సంప్రదాయలను వారి శక్తిని సూచిస్తుంది.

## ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలి

### సీనియర్ సివిల్ జడ్జి సుచరిత

**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 31 ( జనం సాక్షి ) :**ఆర్ టి ఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వ ర్యంలో ప్రజలకు ఉపయోగపడే మంచికార్యక్రమా లు చేయాలని జనగాం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇ సుచరిత అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో జనగాం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సుచరిత ఆధ్వర్యంలో ఆర్ టి ఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగిం ది. ఈ సందర్భంగా జడ్జి సుచరిత మాట్లాడుతూ ప్రజలకు మంచికార్యక్రమలను మీ సొసైటీ ద్వారా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ అడ్వకేట్ గద్దె అనిల్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ భాస్కుల నాగరాజు, ఆకుల శ్రీకాంత్, దండు అశోక్ తదితరులు పాల్గొ న్నారు.



## సింగరేణి పరిరక్షణ కోసం కమ్యూనిస్టులతో కలిసి పోరాడుతాం

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**రామకృష్ణాపూర్, జనవరి 31(జనంసాక్షి):**సింగరేణి పరిరక్షణ కోసం కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ తో కలిసి పోరాటాలకు తాము సిద్ధంగా ఉన్నామని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిపిఐ నాయకులతో కలిసి శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికుల హక్కులు మాయమవుతున్నాయని, కార్మిక క్షేత్రాన్ని కాపాడుకోవడానికి నిరంతరాయంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కమ్యూనిస్ట్ లతో కలిసి ముందుకెళుతున్నామని తెలిపారు. సింగరేణి ఉనికికి కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రమాదం వాటిల్లుతుందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య అన్నారు. గత ఎన్నికల సమయంలో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో క్యాతనపల్లి అభివృద్ధికోసం బిఆర్ఎస్, సిపిఐ పొత్తుతో ముందుకెళుతుందని వారు చెప్పారు. ప్రజలందరు బిఆర్ఎస్, సిపిఐ పార్టీల అభ్యర్థులకు భారి మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల శంకర్, రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 31 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివా రంరోజును పురస్కరించుకొని ఆలయక ార్యనిర్వా హణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి వార కల్యాణము వేదమం త్రోచరణల తో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్న ప్రసాదవితరణ కార్యక్రమం చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మ ణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగా చార్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న,ఆలయసిబ్బం ది విశాల్, కృష్ణ, మహేష్, రాజశేఖర్, అన్నప్రసా ద దాతలు తౌటిరెడ్డి తార - పెద్దిరెడ్డి, అఖిల వివి ధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాటినగరం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ



**గంగారం జనవరి 31 (జనం సాక్షి)** గంగారం మండలం కాటినగరం గ్రామం లో శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటిన గరం గ్రామం నందు మంత్రి సీతక్క ఎస్డి ఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలను గుడి నిర్మాణం కోసం మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి సర్పంచ్ తార, కొమట్లగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొమురయ్య, వార్డ్ మెంబర్లు కృష్ణమాచారి, రమ, గ్రామ పెద్దలు దొర పటేల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం యూత్ ప్రెసిడెంట్ గా చింతల శివ నియామకం



**చిట్యాల, జనవరి 31(జనం సాక్షి ):** మండల కేంద్రంలోని కైలాపూర్ గ్రామంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు చింతల పెద్ద నర్సయ్య అధ్యక్షతన, గౌరవ సర్పంచ్ కొడారి ఓదెలు సమక్షంలో శనివారం కమిటీని ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షుడిగా చింతల శివకుమార్ , యూత్ ఉపాధ్యక్షుడిగా చింతల ఉదయ్ కిరణ్, ప్రధానకార్యదర్శిగా ముదిగొండ శ్రీరామ్, కోశాధికారిగా రాపెల్లి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుల పెద్దలు తెలిపారు. అనంతరం యూత్ అధ్యక్షుడు శివ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భేదాభిప్రాయాలు లేకుండా, యూత్ సంఘం ఐక్యత కోసం, క్రీడా, గ్రామ అభివృద్ధి, వైభవ వేడుకల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటామని శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల లక్ష్మీ-సదానందం, వార్డు సభ్యుడు చింతల రాజమౌళి, కుల పెద్దలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన మద్దులపల్లి సర్పంచ్ సరిత

**కాళేశ్వరం , ఫిబ్రవరి 01 , ( జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మం డలం మద్దులపల్లి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను గ్రామ సర్పంచ్ సరిత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక సదుపా యాల అభివృద్ధి, ముఖ్యంగా పలు కాలనీల్లో సీసీ రోడ్ల మంజూరు కోసం వినతిపత్రాన్ని అం దజేశారు.దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సమస్యలను సానుకూలంగా పరిశీలిం చి మద్దులపల్లి గ్రామంలో సీసీ రోడ్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ సరిత తెలిపారు.

## గుండెపోటుతో ఇటుక బట్టీల వ్యాపారి మృతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట, జనవరి 31 ( జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన ఇటుక బట్టీల వ్యాపారి ఎదురబోయిన వీరన్న శనివారం గుండె పోటుతో మరణించాడు. చెన్నారావుపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాదారపు ప్రతాప్ రెడ్డి ఆయన మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ కంది క్రిష్ణారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డు సభ్యులు కోల విజయ్, మెంతుల రమేష్, పరకాల కొమురయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు రంగసముద్రం చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ ఈస్ట్, జనవరి 31 ( జనం సాక్షి) :** ఉర్సు రంగసముద్రం చెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు శనివారం వరంగల్ పరిధి లోని ఉర్సు రంగసముద్రం చెరువు పనులను ఇరిగేషన్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్ జీ డబ్ల్యు ఎం సి ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకంలో భాగంగా వరంగల్ పరిధిలోని ఉర్సు రంగసముద్రం చెరువు



ఎంపిక కావడం జరిగినందున ఫోర్ షోర్ బండ్ అభివృద్ధి పనులను చేపట్టుటకు ప్రతిపాదనలు పూర్తి చేసి పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం వారు టెండర్ పిలిచి నందున సంబంధిత అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ వెంటనే మొదలు పెట్టేలా చూడాలని అట్టి పనులను గ్రౌండ్ చేయడానికి ఇంజనీరింగ్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్ జీ డబ్ల్యు ఎం సి ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయం తో పని చేయాలని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం గా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు ఇరిగేషన్ డి ఈ మధుసూదన్ పబ్లిక్ హెల్త్ డి ఈ మొజామిల్ బల్దియా డి ఈ రంగారావు ఏ ఈ సౌజన్య ఇరిగేషన్ ఏ ఈ వేణుగోపాల్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

- డిటిఓ ఎండి సంధాని
- వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలి
- జిల్లా అదనపు ఏఎస్పి నరేష్

**మహదేవపూర్ జనవరి 31 (జనంసాక్షి )** రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా అదనపు ఏఎస్పి నరేష్ అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రత పాటించాలని డి టి ఓ ఎండి సంధాని ప్రతిజ్ఞ చేశారు. అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత మహోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినరోడ్డు భద్రత ముగింపు మహోత్సవ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఏఎస్పి నరేష్ . డి టి ఓ ఎండి సంధాని. మాట్లాడుతూ. రోడ్డు భద్రతా నియమాలను వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున అనేకమంది విలువైన ప్రాణాలు రోడ్డు ప్రమాదాల కారణంగా గాలిలో కలుస్తున్నాయని. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని మద్యం సేవించి వాహనాలను నడపరాదని హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడప రాదని. సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఉపయోగించరాదని రోడ్డు భద్రత ప్రభుత్వ కేవలం ప్రభుత్వబాధ్యత మాత్రమే కాదు . ప్రతి పౌరుడి బాధ్యత కూడా పాటించాలని అదేవిధంగా భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ. మాదేపూర్ సిఐ వెంకటేశ్వర్లు. కాటారం ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల. స్థానిక సర్పంచ్ హసీనాభానో అక్బర్ ఖాన్. ఏ ఎం బి ఐ సుందర్ లాల్. ఎంఈఓ పురుషోత్తం. గ్రీన్ వుడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి. ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు. పాఠశాల విద్యార్థులు. పాల్గొన్నారు.

# ముగిసిన చింతలగట్టు మినీ మేడారం జాతర

- చివరి రోజు వేలాదిమంది భక్తుల,దర్శనం
- తల్లుల వన ప్రవేశంకు హాజరైన తహసీల్దార్ నాగభవాని, డిప్యూటీ తహసీల్దార్ కోమల

**గూడూరు, జనవరి31 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల శివారు చింతలగట్టు సమ్మక్క-సారాలమ్మ మహా జాతర నాలుగు రోజుల నుండి అత్యంత వైభవంగా జరిగింది. నాలుగు రోజులలో 20 లక్షల మంది మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు కూడా వేలాది మంది భక్తులు వచ్చి వనదేవతలను డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ శివసత్తులు పూనకాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. చింతల గట్టు వట్టి వాగు జాతర చివరి రోజైన శనివారం వనదేవతలను వన ప్రవేశం చేస్తారు. ఈకార్యక్రమానికి గూడూరు తహసీల్దార్ నాగభవాని, డిప్యూటీ తహసీల్దార్ కోమల



పాల్గొని ఆదివాసుల సాంప్రదాయ ప్రకారం డప్పు,డోలు వాయిద్యాలతో పూజారుల కమిటీతో డోలు వాయిస్తూ నృత్యాలు చేస్తూ అంగరంగా వైభావంగా సమ్మక్క – సారాలమ్మ, పగిడిద్దరాజు,గోవిందరాజు, నాగులమ్మను, వన ప్రవేశంలో చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల వేధింపులు..

**ఎస్సీ/ఎస్టీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని**
**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను ఆశ్రయించిన బాధితుడు**

**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 29 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గూడూరు గ్రామ పరిధిలో రెవెన్యూ అధికారులు కుల దూషణలు, బెదిరింపులకు పాల్పడ్డారంటూ బాధితుడు జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ గారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొలకత్తా తండా, గూడూరు గ్రామానికి చెందిన వంకుడోత్ శ్రీనివాస్ (లంబాడా) తన సొంత వ్యవసాయ భూమిలో మట్టి నింపుకున్న అనంతరం, జనవరి 28వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో 9515957401 నంబర్ నుండి తనకు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని తెలిపారు. భూమిలో మట్టి ఎలా నింపుతావని ప్రశ్నిస్తూ తీవ్రంగా బెదిరించారని ఆరోపించారు. ఈ విషయమై గూడూరు తహసీల్దార్‌ను సంప్రదించగా, ఫోన్ చేసిన వ్యక్తి తనకు తెలియదని సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నారు. అదే రోజు రాత్రి తన భూమి వద్దకు వెళ్లిన సమయంలో అబ్బాస్, రాములు, భరత్ అనే వ్యక్తులు అక్కడికి వచ్చి "లంబాడోడా, లంజా కొడకా" వంటి పదాలతో బహిరంగంగా కుల దూషణలకు పాల్పడ్డారని బాధితుడు తెలిపారు. అనంతరం సమీపంలోని వైన్ బెల్టు షాపులో



మద్యం సేవించి తిరిగి వచ్చి మరింతగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనలతో తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణభయం ఏర్పడిందని వాపోయారు. మరుసటి రోజు గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పటికీ, నిందితులపై చర్యలు తీసుకోకుండా తనపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అన్యాయమని ఆయన ఆరోపించారు. తనపై దాడి చేసి కుల దూషణలు చేసిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా "ఎవరికైనా ఫిర్యాదు చేసినా ఏమీ జరగదు" అంటూ నిందితులు బహిరంగంగా సవాలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అబ్బాస్, రాములు, భరత్‌లపై ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తనకు మరియు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని బాధితుడు జాతీయ ఎస్టీ కమిషన్‌ను కోరారు.

## తొర్రూరు పట్టణంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ

**తొర్రూరు, జనవరి 31 (జనం సాక్షి):** తొర్రూరు పట్టణంలోని 13 వ వార్డు సోమ్లాతండాకి చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాటోత్ సుందర్, జ్యోతి, సాయి, భాస్కర్, హుము, యుగేందర్,నేడు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని తొర్రూరు పట్టణం చిరవేగంగా అభివృద్ధి చెందడం జరిగింది ఇప్పుడు కూడా 13వ వార్డుతో పాటు 16 వార్డులను టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ చైర్మన్ బి ఆర్ ఎస్ గెలిపించుకోవాలని దయాకర్ రావు కోరడం జరిగింది.

# ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

నియమ నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమష్టిగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం సూచనల మేరకు సమయానికి పూర్తి చేయాలని, అన్ని అంశాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, శిక్షణ, లాజిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోడల్ అధికారులు తమ విధుల నిర్వహణలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత్వంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించాలని అన్నారు. ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను అత్యంత బాధ్యతతో, తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అందరూ అంకితభావంతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు భాస్కర్, సుధీర్ కుమార్, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజం



**ముధోల్,జనవరి 31 ( జనం సాక్షి) :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమని ముధోల్ మండల విద్యాధికారి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముధోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలికల)లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన కొక్కుల గంగాధర్ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పేర్కొన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కొక్కుల గంగాధర్ ఉపాధ్యాయ వృత్తిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహించారన్నారు. అంతకు ముందు విద్యార్థులు బ్యాండ్ తో స్వాగతం పలికారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని తోటి ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల ఉన్నతే శ్వాసగా ధ్యాసగా పని చేశారని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజ కార్మికులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు బాధతో ఏడుస్తూ పాఠశాల నుంచి వెళ్లవద్దని ఉపాధ్యాయుడిని కోరారు. ఈ కార్యక్రమంలో బాసర మండల విద్యాధికారి మైసాజీ, ప్రధానోపాధ్యాయులు గీతా, మాజీ ఏసీజీ పద్మ, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి రవీందర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి, పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు దారట్ల జీవన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.